www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 14 ఆగస్టు 2023
5
డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ



వీరజవాన్ శ్రీనివాస్‌కు మోడరన్ అవార్డు

ప్రజాశక్తి-రామచంద్రపురం

పలు రంగాల్లో విశేష కృషి చేసిన వారికి మోడరన్ ఫౌండేషన్ ద్వారా ఏటా స్వాతంత్ర్యదినోత్సవానికి అవార్డులు అందజేస్తుంటారు. ఈ నేపథ్యంలో ఈ నెల ఆగస్టు 15న మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో జరిగే అవార్డ్ గ్రహీతల వివరాలను మోడరన్ అధినేత లయన్ జి.వి.రావు విలేకరులకు ఆదివారం తెలియజేశారు. ఇటీవల భారత్ – చైనా సరిహద్దుల్లో ఉగ్రవాదుల దాడిలో వీరమరణం పొందిన హవల్దార్ పిట్టా శ్రీనివాస్ మాతృదేశానికి చేసిన సేవకు నివాళిగా అర్పిస్తూ ఆయన గౌరవార్థం కుటుంబ సభ్యులకు శౌర్యసింహ పురస్కారం అందజేస్తున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు సుమారు 100 సార్లుపైగా రక్త దానం చేసి ప్రాణదాతలుగా నిలిచిన గోపరాజు కష్ణ మోహన్, ఓలేటి అనంత స్వరూప్, తోగరు సత్యనారాయణ మూర్తి, వడాల సూర్య చంద్రరావులకు ప్రజాహిత పురస్కారం అందజేస్తున్నట్లు తెలిపారు.

పారిశుధ్య నిర్వహణపై పంచాయితీ

- వర్షాకాలం పొంచిన వ్యాధులు
- పంచాయతీలకు అందని నిధులు
- శాఖల సమన్వయ లోపం

ప్రజాశక్తి-మామిడికుదురు

వర్షాకాలం వ్యాధులు ప్రజారోగ్యంపై ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తోందని విమర్శలు వస్తున్నాయి. పారిశుధ్య నిర్వహణ, శుద్ధ జలాన్ని అందించడంపై ఆయా శాఖలకు కనీసం దృష్టి సారించడం లేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అతిసారతో పాటు డెంగ్యూ, మలేరియా, టైఫాయిడ్, లాంటి విష జ్వరాలపై అవగాహన పెంచేలా గ్రామీణ ప్రాంతాలలో ప్రజా చైతన్య కార్యక్రమాలు నిర్వహించడంలో వైద్య శాఖ నామమాత్రంగా వ్యవహరిసోతంది. వివిధ శాఖల మధ్య సమన్వయ లోపంతో గ్రామీణ ప్రాంతాలలో ప్రధాన వీధులు మురుగు కోపాలు డంపింగ్ యార్డులుగా మారుతూ దుర్గంధాలు వ్యాపిస్తున్నాయి. గ్రామీణ ప్రాంత ఆసుపత్రులలో వ్యాధి నిర్ధారణ పరీక్షలకు చాలా చోట్ల అవకాశమే లేదు.

నిధుల లేమితో పారిశుధ్య నిర్వహణ గాలికి

పంచాయతీల ఆర్థిక సంఘం నిధులను ప్రభుత్వం మళ్లించడంతో సర్పంచులు విధులు, నిధులు లేక ఉత్సవ విగ్రహాలుగా మారారు. పారిశుధ్య నిర్వహణపై తీవ్ర ప్రభావం చూపుతుంది. పి.గన్నవరం నియోజకవర్గంలో సగానికి పైగా మైనర్ పంచాయతీలు చిన్న చిన్న పనులు, పారిశుధ్య నిర్వహణకు ఆర్థిక సంఘం నిధుల పైనే ఆధారపడుతున్నాయి. ఫలితంగా పారిశుధ్య నిర్వహణ లేక వీధులు చెత్తతో నిండిపోతున్నాయి. గ్రామీణ ప్రాంతాల ప్రధాన రహదారుల్లో సిమెంట్, కాంక్రీట్ రోడ్లు, మురుగు కాలువలను మరిపిస్తున్నాయి. ఈ రోడ్లకి ఇరువైపులా నివాస గృహాల వారు మెరక చేయడంతో నీరు ఎటూ వెళ్లే మార్గము లేక రోజుల తరబడి నిల్వ ఉండి దోమలకు ఆవాసంగా మారుతున్నాయి. సిమెంట్ రోడ్లపై రోజుల తరబడి తిష్ట వేసిన మురుగునీరు మళ్లింపు చర్యలు చేపట్టాలని ఆయా ప్రాంతాల ప్రజలు కోరుచున్నారు.



నగరంలో ప్రధాన రహదారిలో చెత్త

ముందస్తు చర్యలేవీ..

ఆశా కార్యకర్తలు, ఎఎన్ఎంలు చెత్త, మురుగు ఉన్న ప్రాంతాల ఫోటోలు తీసి ఆ ప్రాంత దుస్థితి తెలియపరుస్తూ (వెక్టార్ కంట్రోల్ అండ్ హైజీన్స్) యాప్‌లో అప్లోడ్ చేస్తే పంచాయతీ సిబ్బంది శుభ్రపరిచి ఆ చిత్రాలను తిరిగి ఈ యాప్‌లో నమోదు చేయాలి. సమన్వయ లోపంతో ఈ ప్రక్రియ నామమాత్రంగా మారింది. రోడ్లపై నిలువ మురుగునీరు మళ్లించే చర్యలపై ఉపాధి హామీ పథకాన్ని వినియోగించుకుంటే మంచిదని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

ముందస్తు చర్యలపై దృష్టి సారించాలి

వర్షాకాలం ప్రారంభం కావడంతో అన్ని శాఖలకు పని ఉంటుంది. ముఖ్యంగా తాగునీరు సరఫరా చేసే పైపులైను మురుగునీటిలో ఉన్న వాటిని గుర్తించి లీకేజీలు అరికట్టాలి. మురుగునీరు పైపులలోకి చేరి గృహాలకు చేరిపోతుంది. గృహాలకు సరఫరా చేసే రక్షిత తాగునీరు రంగు మారి కలుషిత నీరు సరఫరా జరుగుతోంది. దీనిపై సంబంధిత ఆర్‌డబ్ల్యుఎస్ వైద్య సిబ్బంది, దృష్టి సారించి నీటి పరీక్షలు నిర్వహించి రక్షిత తాగునీరు అందించాల్సిన అవసరం ఉంది. పరిసరాల పరిశుభ్రత కలుషిత ఆహారం తీసుకోకుండా జాగ్రత్తలు, దోమల నియంత్రణ, ప్రణాళిక రూపొందించడంలో అప్రమత్తంగా ఉండాలి. కోనసీమ జిల్లాలో ఎక్కువగా వరద ప్రభావితం గ్రామాలు కావడంతో మురుగునీరు రోజుల తరబడి తిష్ట వేయడంతో పారిశుధ్య స్తంభించి వ్యాధులు సోకే అవకాశం ఉన్నందున కలెక్టర్ హిమాన్షు శుక్లా జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తం చేయాలని ప్రజలు కోరుతున్నారు.



పెదపట్నం లంకలో వర్షం నీరుతో సిమెంటు రహదారి



ఆందోళనలతోనే కదలిక

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో మా నిధులు మాకు ఇవ్వాలంటూ రాష్ట్ర వ్యాప్తంగా, అమలాపురం కోనసీమ కలెక్టరేట్ల వద్ద జిల్లా సమాఖ్య చేపట్టిన ఆందోళనలతో రాష్ట్ర ప్రభుత్వం రూ.336 కోట్ల నిధులు విడుదల చేసింది. ఈ నిధులతో పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించి గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ఆసరా లభించింది.

నాగాబత్తుల శాంతకుమారి, సర్పంచుల సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు.



నిధులు దారి మళ్లించరాదు


నిధుల మంజూరుతో పంచాయతీలకు ఊరట లభించింది. సర్పంచుల ఉద్యమాల ఫలితంగా ప్రభుత్వం స్పందించి నిధులు మంజూరుతో పేపర్లకు, జీతాల బకాయిలు చెల్లించింది. పారిశుధ్యానికి అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారు. పంచాయతీల నిధులు దారి మళ్లించకుండా జమ చేసి వర్షాకాలం సీజనల్ వ్యాధుల నుంచి విముక్తి కల్పించేందుకు ప్రభుత్వం సహకరించాలి.

- బొండాడ నాగమణి, సర్పంచ్, పి.గన్నవరం.

ఎన్ఆర్ఐల సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-రాజోలు

కువైట్ కేంద్రంగా పనిచేస్తున్న గల్ఫ్ గృహ కార్మికుల హెల్పింగ్ హాండ్స్ – ఎన్ఆర్ఐ సంస్థ చేస్తున్న సేవలు అభినందనీయమని ఎంఎల్ఎ రాపాక వరప్రసాద్ అన్నారు. ఆదివారం ఎన్ఆర్ఐ సంస్థ మూడవ వార్షికోత్సవ కార్యక్రమాల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. అనారోగ్య సమస్యలతో బాధ పడుతున్న నిసహాయులకు ఈ సంస్థ ఆర్థికపరంగా చేయూతనివ్వడం సంతోషకరమన్నారు. ఎన్ఆర్ఐ సంస్థ వ్యవస్థాపకులు తెన్నేటి ఫిలిప్ అతని బృందం సభ్యులను అభినందించారు. ఎన్ఆర్ఐ సంస్థ ఇండియా టీం ప్రోగ్రామ్స్ సమన్వయకర్త నల్లి ప్రసాదరావు మాట్లాడుతూ రెండేళ్ల నుంచి ఉమ్మడి తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో అనేకమందికి రూ.10 లక్షల వరకు ఈ సంస్థ ద్వారా ఆర్థిక సహాయం అందించినట్టు చెప్పారు. భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేయాలని నిర్ణయించమన్నారు. ఈ సందర్భంగా మలికిపురం గ్రామానికి చెందిన దేవవరపు సూర్య కుమారికి రూ.23,000 ఆర్థిక సాయాన్ని ఎంఎల్ఎ అందించారు. తురక సావరానికి చెందిన కడలి లక్ష్మీ ప్రసన్నకు రూ.ఐదు వేల సాయాన్ని గెడ్డం తులసీ భాస్కర్ అందించారు. ఈ కార్యక్రమంలో ఇండియా టీమ్ ప్రోగ్రామ్స్ సమన్వయకర్త నల్లి ప్రసాదరావు, నక్కా రామారావు, గెడ్డం తులసి భాస్కరరావు, కోళ్ల వేణు, కొల్లాబత్తుల అశోక్, రాపాక చిన్ని, పాలపర్తి శేఖర్, నల్లి మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.



సాయం అందిస్తున్న ఎంఎల్ఎ రాపాక


స్వాతంత్ర్య యోధుడు దరిశి చెంచయ్య

ప్రజాశక్తి-రామచంద్రపురం

పట్టణంలోని చెలికాని రామారావు స్మారక కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం దరిశి చెంచయ్యపై 'ఆయన జీవితమే ఒక సందేశం' పుస్తకాన్ని ఆదివారం ఆవిష్కరించారు. ఈ సభకుకు చెలికాని స్టాలిన్ అధ్యక్షత వహించారు. ఈ పుస్తకాన్ని ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి స్థాపకులు నల్లూరి వెంకటేశ్వర్లు ఆవిష్కరించారు. కోల్కతా ముందడుగు, ఐకా బాలాజీ గదర్ మహోద్యమం, చెంచయ్య పాత్ర అంశంపై ఆయన మాట్లాడారరు. భారత స్వాతంత్ర్య పోరాటంలో అలుపెరుగని యోధుడు, గదర్ పోరాటంలో దక్షిణా భారతదేశంల తెలుగు నేల మీద నుండి పాల్గొన్న ఒక్కేఒక్కడు దరిశి చెంచయ్య అన్నారు. చెంచయ్య 1890లో కనిగిరి ఒక మధ్యతరగతి కుటుంబంలో జన్మించారని, చిన్నతనంలోనే బ్రిటీష్ ప్రభుత్వ పీడనకు వ్యతిరేకంగా వందేమాతరం ఉద్యమం, స్వదేశీ ఉద్యమంలో పాల్గొన్నారని అన్నారు. సాయుధ పోరాటం ద్వారా బ్రిటీష్ వారిని దేశం నుండి తరిమికొట్టాలనే ఉద్దేశ్యంతో గదర్ పార్టీలో చెంచయ్య సభ్యునిగా చేరారన్నారు. స్వాతంత్ర్యోద్యమ చరిత్ర–చెంచయ్య కృషి అనే అంశంపై ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ కార్యదర్శి డి.సోమసుందర్ ప్రసంగించారు. కందుకూరి వీరేశలింగం గారి సంఘ సంస్కరణలు ప్రభావంతో మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా, సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా, అంటరానితనానికి వ్యతిరేకంగా పోరాటం చేసారని అన్నారు. మహిళలు, వితంతువులు హక్కులు కోసం నిరంతరం కృషి చేశారనిన్నారు. చెంచయ్య జీవితం–ప్రాసంగిత సందేశం అనే అంశంపై వీక్షణం పత్రిక సంపాదకులు ఎన్.వేణు గోపాల్ మాట్లాడారు. చెంచయ్యను ఆదర్శంగా తీసుకొని నేడు పాలకులు చేస్తున్న అన్యాయాలపై పోరాటం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రగతిశీల రచయిత గౌరవ్, పి.రాము, యు.గోపాల్, ప్రేమానందం, బి.సిద్ధూ, లెనిన్, సాయి, శారదా దేవి, బలరాం తదితరులు పాల్గొన్నారు



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న ప్రతినిధులు



మాజీ సైనికులను సన్మానిస్తున్న ఎంపిపి భవాని

మాజీ సైనికులకు ఎంపిపి ఘన సన్మానం

ప్రజాశక్తి-రామచంద్రపురం

భారత సైనిక దళాల్లో పని చేసి ఉద్యోగ విరమణ పొందిన మాజీ సైనికులకు ఆదివారం ఘనంగా సన్మానం చేశారు. మండల పరిషత్ అధ్యక్షుడు అంబటి భవాని మాజీ సైనికులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా భవానీ మాట్లాడుతూ భారత స్వాతంత్ర్యం సాధించిన దేశభక్తులను గౌరవిస్తూ ఆగస్టు 15 మన జాతీయ పతాకాన్ని ఎగురవేయడం మన కర్తవ్యం అన్నారు. దేశాన్ని రక్షిస్తూ ప్రాణాలను పణంగా పెడుతున్న భారత సైన్యాన్ని ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఆమె సూచించారు. కార్యక్రమంలో సర్పంచ్ పాల్గొన్నారు.

కుకింగ్, క్యాటరింగ్ అసోసియేషన్ ప్రారంభం


ప్రజాశక్తి-అమలాపురం

కోనసీమ కుకింగ్, క్యాటరింగ్ అసోసియేషన్ అధ్యక్షునిగా సలాది సూర్య ప్రకాశరావు ఎన్నికయ్యారు. కోనసీమ క్యాటరింగ్ అసోసియేషన్ సమావేశం సత్యనారాయణ గార్డెన్స్‌లో ఆదివారం జరిగింది. ఈ అసోసియేషన్ అధ్యక్షులు సూర్య ప్రకాశరావు మాట్లాడుతూ నూతనంగా అసోసియేషన్ ఏర్పాటు చేసినట్టు చెప్పారు. సోమవారం ప్రమాణ స్వీకారం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ ప్రమాణ స్వీకారానికి కోనసీమలోని అన్ని మండలాల కుకింగ్, క్యాటరింగ్ నిర్వాహకులు హాజరు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు గుడివాడ రాంబాబు, బోనం రామకృష్ణ, పిట్టా శంకర్రావు, రావూరి కిరణ్, వేమా నర్సి, అయినవిల్లి నాగేంద్ర, బోనం కృష్ణయ్య, శనగపల్లి దుర్గా ప్రసాద్, కట్టా సత్యనారాయణ, గుడివాడ రామారావు, గుడివాడ అనిల్, మోటుపల్లి శేఖర్, ఆకుల రాధాకృష్ణ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అసోసియేషన్ ప్రతినిధులు

కార్టూ'నిజం'



వైసిపి పాలనలో ప్రజలకు కష్టాలు

ప్రజాశక్తి-రామచంద్రపురం

రాష్ట్రంలో వైసిపి పాలనలో ప్రజలకు తిప్పలు తప్పడం లేదని జనసేన పార్టీ రామచంద్రపురం నియోజకవర్గ ఇన్చార్జ్ పోలిశెట్టి చంద్రశేఖర్ అన్నారు. జనసేన పార్టీ ఆత్మీయ సమావేశం పట్టణంలోని ఎన్‌విఆర్ ఫంక్షన్ హాల్లో ఆదివారం నిర్వహించారు. సభలో చంద్రశేఖర్ మాట్లాడుతూ వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత రోడ్లన్నీ అధ్వానంగా ఉన్నాయన్నారు. రైతులకు సాగునీరు అందడం లేదన్నారు. రైతు విధానాల పట్ల ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును ఆయన విమర్శించారు. రోజురోజుకు నిత్యవసర వస్తువులు ధరలు పెరిగిపోతున్నాయని వీటి ద్వారా వసూలు చేసిన డబ్బులు పంచి పెడుతున్నారని రాష్ట్రం రోజురోజుకు అప్పులు ఊబిలో కూలిపోతుందని ఆయన విమర్శించారు. రాష్ట్రంలోని జగన్ ఫ్యాక్టరీలో తయారవుతున్న నాసిరకం మద్యం వల్ల కిడ్నీలు పాడైపోతున్నాయని జనసేన పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత నాణ్యమైన మద్యం పాలసీ తీసుకువచ్చి తక్కువ ధరలకు మద్యం అమ్మకాలు చేపడతామన్నారు. పవన్ కళ్యాణ్ ఉన్నంతవరకు పార్టీ కొనసాగుతుందని 2014లో ఓటు వేయనివారు పవన్ కళ్యాణ్‌ను ముఖ్యమంత్రి చేయాలని నిశ్చయించుకున్నారని ఆయన అన్నారు. సుమారు 200 మంది వైసిపి కార్యకర్తలు ఈ సందర్భంగా జనసేన పార్టీ లో చేరారు.



గడపగడపకు కార్యక్రమంలో మంత్రి వేణు

అన్నాయి పేటలో గడపగడపకూ ..

ప్రజాశక్తి-రామచంద్రపురం

గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురం మండలంలోని అన్నాయిపేట పంచాయతీలో రాష్ట్ర మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకష్ణ పర్యటించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు అందుతున్న పథకాలను ఆయన పరిశీలించారు. అనంతరం ప్రభుత్వం అందజేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను ఆయన వివరించారు. ఆయన వెంట మండల పరిషత్ అధ్యక్షులు అంబటి భవాని, గ్రామ సర్పంచ్ దొరబాబు, ఎంపిటిసి శాఖ బాబి పలువురు అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు

గాలివానకు నేల కొరిగిన చెట్టు

ప్రజాశక్తి-మండపేట

మండలంలోని కేశవరం గ్రామంలో ఆదివారం సాయంత్రం కురిసిన గాలివానకు గ్రామంలోని ఇందిరమ్మ చావిడి దగ్గర చెట్టు విద్యుత్ వైర్లపై పడింది. దీంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. విద్యుత్ అధికారులు వెంటనే స్పందించి చెట్టును తొలగించి విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు చర్యలు చేపట్టారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-రాజోలు

ఇటీవల రోడ్డు ప్రమాదానికిగురై మరణించిన పొన్నమండ గ్రామానికి చెందిన చింతా అరుణ్ బోష్ కుటుంబ సభ్యులకు గల్ఫ్ యువ నేస్తం సేవాసమితి సభ్యులు రూ.20 వేల ఆర్థిక సహాయం అందించారు. అరుణ్ బోస్ స్నేహితులు రూ.60 వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ నగదును గ్రామ పెద్దలు కుసుమ రాజ్ కుమార్, గుబ్బల శ్రీనివాస్, కుడుపూడి వెంకటేశ్వరరావు, చెల్లుబోయిన హరీష్, కడలి శ్రీనివాస్ గణపతి, దాకే ఏడుకొండలు, కుసుమ వెంకటేశ్వర రావు అందించారు. ఈ కార్యక్రమంలో నాగరాజు, జానకీ రామ్, సూర్య చంద్ర ప్రకాష్, గుబ్బల గోవర్ధన పద్మ కుమారి, వెంకన్న బాబు, వాసు, సతీష్, అరుణ్ బోస్ పాల్గొన్నారు.

నేడు యథావిధిగా స్పందన

ప్రజాశక్తి-అమలాపురం

ఈ నెల 14న సోమవారం జిల్లా స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కారవేదిక స్పందన కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా స్థానిక కలెక్టరేట్‌లోని స్పందన హాల్లో సోమవారం ఉదయం 10 గంటల నుంచి యథావిధిగా జరుగుతుందని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కావున జిల్లాస్థాయి సమస్యలను జిల్లా యంత్రాంగం, దృష్టికి తీసుకుని వచ్చి పరిష్కార మార్గాలు పొందాలని ఆయన ఆ ప్రకటనలో అర్జీదారులకు విజ్ఞప్తి చేశారు.

3కె రన్‌లో అంబాజీపేట క్రీడాకారులు

ప్రజాశక్తి - అంబాజీపేట

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా ఆంధ్ర క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అంబాజీపేటలో క్రీడాకారులు 3కె రన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కోచ్ మట్టా సత్తిబాబు, హైస్కూల్ ఉపాధ్యాయులు నడికి వెంకటేశ్వరరావు, కొర్లపాటి వెంకటేశ్వరరావు, కొర్లపాటి సుబ్రహ్మణ్యం, రాష్ట్ర జిల్లా స్థాయి క్రీడాకారులు పాల్గొన్నారు.

బాబు పర్యటన జయప్రదానికి పిలుపు

ప్రజాశక్తి-అమలాపురం, ఉప్పలగుప్తం

ఈ నెల 18న అమలాపురంలో జరిగే టిడిపి అధినేత చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయాలని పార్టీ నియోజకవర్గ పరిశీలకుడు పెచ్చెట్టి బాబు పిలుపునిచ్చారు. ఆదివారం అమలాపురం పట్టణ, అమలాపురం రురల్ మండలాల పార్టీ సమావేశం మాజీ ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ పరిశీలకులు పెచ్చెట్టి బాబు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మెట్ల రమణబాబులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆనందరావు మాట్లాడుతూ త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో అనుసరించాల్సిన విధి విధానాలు, పార్టీ విజయమే లక్ష్యంగా అనుసరించాల్సిన వ్యూహాలను చంద్రబాబు వివరిస్తారని తెలిపారు. టిడిపి హయాంలో జరిగిన అభివద్ధి, సంక్షేమ పథకాల అమలు పార్టీ విజయానికి ఎంతో దోహద పడతాయని అన్నారు. చంద్రబాబు పర్యటనను విజయవంతం చేసేందుకు నాయకులు, కార్యకర్తలు తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులు అందరు బాధ్యత వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో అల్లాడ స్వామినాయుడు, మల్లుల పోలయ్య, తిక్కిరెడ్డి నేతాజీ, మట్ట మహాలక్ష్మి ప్రభాకర్, పెచ్చెట్టి విజయలక్ష్మి, చిల్లా జగదీశ్వరి, బొర్రా ఈశ్వరావు పాల్గొన్నారు.

చంద్రబాబు రోడ్ షో, బహిరంగ సభను విజయవంతం చేయాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి అయితాబత్తుల ఆనందరావు పిలుపునిచ్చారు. ఉప్పలగుప్తం గొల్లవిల్లి భీమేశ్వర ఆడిటోరియంలో ఆదివారం టిడిపి మండల అధ్యక్షుడు అరిగెల నానాజీ అధ్యక్షతన జరిగిన పార్టీ సమావేశంలో ఆనందరావు మాట్లాడారు. వైసిపి పాలనపై ప్రజలు తీవ్రస్థాయిలో విసుగు చెందారని ప్రజలు టిడిపి వైపు మొగ్గుచూపుతున్న ఈ తరుణంలో చంద్రబాబు అమలాపురం కార్యక్రమానికి అధిక సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు తరలి వచ్చే విధంగా ప్రణాళిక రూపొందించాలని ఆనందరావు సూచించారు. మాజీ ఎంపీ ఎజెవి బుచ్చిమహేశ్వర రావు, కొల్లు శ్యాంసుందర్, మాజీ జెడ్‌పిటిసి దేశంశెట్టి లక్ష్మీనారాయణ, నాయకులు చిక్కం పెదబాబు, నల్లా బాపండి, నిమ్మకాయల చెల్లయ్య నాయుడు, లంకే భీమరాజు, గొలకోటి చిన్న, గుత్తుల నాగేశ్వరరావు, మద్దింశెట్టి సీతారామస్వామి, రవణం మధు, పెయ్యల దుర్గారావు, గాలిదేవర సురేష్, చీకట్ల ఏసుబాబు, చప్పిడి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఆనందరావు

'మోక్ష' సంస్థ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-మండపేట

స్థానిక గొల్లపుంత కాలనీలో మోక్ష స్వచ్ఛంద సేవా సంస్థ అందిస్తున్న సేవలు అభినందనీయమని వైసిపి యువ నాయకులు చోడే శ్రీకృష్ణ అన్నారు. ఆదివారం ఆయన అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. నిరుపేదలు, బీదలు, బాటసారులు, వికలాంగుల వద్దకు వెళ్లి ఆహార పొట్లాలను అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ ఈ సంస్థ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. అనంతరం సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ ప్రస్తుతం ఆదివారం మాత్రమే అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని త్వరలో మరిన్ని సేవా కార్యక్రమాలు చేపడతామన్నారు. కొవ్వాడ అప్పనబాబు, సంస్థ అధ్యక్షుడు, యెగ్గాడి లోవరాజు, సందీప్, సందీప్, సతీష్ పాల్గొన్నారు.

వేగంగా వైఎస్ఆర్ పార్క్ అభివృద్ధి పనులు

ప్రజాశక్తి-మండపేట

స్థానిక వైయస్సార్ పార్కు సుందరీకరణలో భాగంగా 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.40 లక్షల అంచనా వ్యయంతో జరుగుతున్న పార్కు అభివృద్ధి శరవేగంగా జరుగుతున్నాయి. చెరువు చుట్టూ రివిట్మెంట్‌తో పాటు చిన్నారుల ఆట వస్తువులు ఏర్పాటు చేస్తున్నారు. వాకింగ్ ట్రాక్ మరమ్మతులు, చుట్టూ కాంపౌండ్ వాల్, పెయింటింగ్ తోపాటు మొక్కలు తదితర అభివద్ధి పనులు నిర్ణీత గడువు సమయంలాగా పూర్తి చేస్తామని మున్సిపల్ ఎఇ సత్యనారాయణ అన్నారు. ప్రస్తుతం పార్క్ లోని చెరువు చుట్టూ రివిట్‌మెంట్ పనులు జరుగుతున్నాయన్నారు.

ఎస్‌సి వెల్ఫేర్ అసోసియేషన్ సేవలు విలువైనవి

ప్రజాశక్తి-అయినవిల్లి

ఎపి షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం అయినవిల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండలంలోని ఎస్.మూల పొలం గ్రామంలో అగ్ని ప్రమాదానికి గురైన యాళ్ల సత్తిబాబు కుటుంబానికి నిత్యవసర సరుకులు, బట్టలు వంట సామాగ్రి, బియ్యం, కిరాణా సామాగ్రిని అందించారు. వెల్ఫేర్ యూనియన్ అధ్యక్షులు జె.భీమారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బొబ్బ ప్రభాత్ కుమార్ మాట్లాడుతూ షెడ్యూల్డ్ కులాల సంక్షేమ సంఘం అయినవిల్లి మండల శాఖ సేవలు వెలకట్టలేనివని అన్నారు. గతంలో కూడా గ్రామంలో అగ్ని ప్రమాద బాధితులకు సహాయ సహకారాలు అందించారని అన్నారు. అయినవిల్లి సర్పంచ్ కాకర శ్రీనివాస్ రావు సంఘం యొక్క సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గోసంగి బంగార్రాజు, ఉపాధ్యక్షులు నేరేడుమిల్లి సత్యనారాయణ, సంఘ గౌరవ అధ్యక్షులు వార నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి వార సునీల్ కుమార్, ఆర్థిక కార్యదర్శి గుమ్మడి వెంకట్ పాల్గొన్నారు.



రోడ్డు మధ్యలో అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభం

రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభాలు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

రోడ్డు మధ్యలోనే విద్యుత్ స్తంభాలను ఉంచి రోడ్డు నిర్మాణం పూర్తి చేశారు కాంట్రాక్టర్లు. అమలాపురం రూరల్ మండలం వన్నె చింతలపూడి గ్రామపంచాయతీ కార్యాలయం ఎదుట జై భీమ్ నగర్ సమీపంలోని జగనన్న కాలనీలో ఈ ఈ విచిత్రం చోటు చేసుకుంది. అధికారుల నిర్లక్ష్యం, స్థానిక ప్రజాప్రతినిధుల పర్యవేక్షణ లోపమని స్థానికులు అంటున్నారు. రోడ్డు నిర్మాణంలో విద్యుత్ స్తంభాలు అడ్డు తొలగించాలని కనీస జ్ఞానం లేకుండా రోడ్డు నిర్మాణం చేపట్టి చేతులు దులుపుకున్నారంటున్నారు. ఇదే రహదారి వెంట అనునిత్యం వందలాది మంది ప్రయాణ సాగిస్తూ ఉంటారు. గత ఏప్రిల్‌లో గ్రామసభలో రోడ్డుకు అడ్డుగా ఉండి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్తు స్తంభాలను వెంటనే తొలగించాలని అదే గ్రామానికి చెందిన యువకుడు ఫిర్యాదు చేసిన సంబంధిత అధికారులు ఇప్పటివరకు స్పందించలేదు. ఈ జగనన్న కాలనీలను అధికారులు ఎంతవరకు పర్యవేక్షణ చేస్తున్నారు ఈ సంఘటనను బట్టి అర్థమవుతుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రయాణికుల ఇబ్బందులను దష్టిలో పెట్టుకొని అడ్డుగా ఉన్న విద్యుత్తు స్తంభాలను తొలగించాలని కోరుతున్నారు.

నేరాలు ఘోరాలు


మందుబాబులను అదుపు చేస్తున్న పోలీసులు

మందుబాబుల వీరంగం

బార్ సిబ్బందితో వాగ్వాదం, ఘర్షణ
కానిస్టేబుల్స్‌ను సైతం తోసేసిన వైనం

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడలో ఆదివారం రాత్రి మందుబాబులు వీరంగం సృష్టించారు. పోలీసులను సైతం లెక్కచేయకుండా తోసి వేయడంతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసుల సమాచారం మేరకు కాకినాడ భానుగుడి సెంటర్లో గురుశ్రీ బార్ అండ్ రెస్టారెంట్లో ముగ్గురు వ్యక్తులు మద్యం సేవించారు. బిల్లు కట్టే సమయంలో సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. బార్‌లోనే ఘర్షణ వాతావరణం చోటు చేసుకుంది. దీంతో బార్ సిబ్బంది పోలీసులకు సమాచారం ఇచ్చారు. టూ టౌన్ పోలీస్ స్టేషన్‌కు చెందిన ఇద్దరు ఎస్ఐలు, ఐదుగురు కానిస్టేబుల్స్ అక్కడికి చేరుకున్నారు. వారిని బార్ నుంచి తీసుకెళ్లేందుకు పోలీసులు ప్రయత్నించారు. దీంతో మందుబాబులు మరింత రెచ్చిపోయారు. బార్ సిబ్బందిపై దాడికి దిగారు. పరిస్థితిని అదుపు చేసే సమయంలో ఇద్దరు కానిస్టేబుల్స్‌ను సైతం మందుబాబులు తోసేశారు. దీంతో మందుబాబుల కాళ్లు చేతులు కట్టేసి వారిని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దీనిపై ఇప్పటికే ఎవరికీ సమాచారం ఇవ్వలేదని, ఫిర్యాదు వచ్చిన తరువాత చర్యలు తీసుకుంటామని ఎస్ఐ నాగేశ్వర్ నాయక్ తెలిపారు. మందుబాబుల వివరాలు తెలియాల్సి ఉన్నాయి.

విహారయాత్రలో విషాదం

ప్రజాశక్తి - సీతానగరం

వంగలపూడికి చెందిన కాజా ప్రభాకర్ సుజాత దంపతులకు ఇద్దరు సంతానం. పెద్ద కుమారుడు కాజా 'హేమంత్' హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్నాడు. ఆదివారం స్నేహితులతో కలిసి అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరుకు విహారయాత్రకు వెళ్లారు. విహారయాత్రలో చింతూరు జలపాతంలో కాలు జారి గల్లంతయ్యాడు. వంగలపూడిలో సమాచారం అందుకున్న తల్లిదండ్రులు భోరున విలపిస్తున్నారు. కుటుంబ సభ్యులు సంఘటనా ప్రాంతానికి చేరుకుని మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

ఎంపిపి నివాసంలో పేకాట శిబిరం

ఎంపిపితో సహ ఆరుగురిపై కేసు నమోదు

ప్రజాశక్తి-రాజోలు

పేకాట ఆడుతూ పట్టుబడుతున్న సంఘటనలు ఎప్పుడూ జరిగేవే. కాకుంటే, ఈసారి పట్టుబడ్డ వారు ప్రతిపక్ష పార్టీ టిడిపికి చెందిన కీలక నాయకులు. నలుగురు ఇప్పటికిప్పుడు మందు, విందు, పేకాట కామన్. అలా వీరందరూ ఒకచోట కలవడంతో కాసేపు సరదాగా గడుపుదామనుకున్నారు. కాని అందానికి పోలీసులు అడ్డుపడ్డారు. పేకాట ముక్కలు చేతుల్లో ఉండగానే ఎంట్రీ ఇచ్చిన పోలీసులు, రాజోలు ఎంపిపి కేతా శ్రీనివాస్‌తో సహా మరో ఆరుగురిపై కేసు నమోదు చేసిన ఘటన ఆదివారం అల్లవరంలో వెలుగులోకి వచ్చింది. రాజోలు మండలం తాటిపాకలో రాజోలు ఎంపిపి కేతా శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఒక అపార్ట్‌మెంట్‌లో పేకాట ఆడుతున్నట్టు రాజోలు పోలీసులకు శనివారం సాయంత్రం సమాచారం అందింది. రాజోలు ఎస్ఐ పృథ్వీ పేకాట శిబిరంపై దాడి చేశారు. ఈ విషయం తెలిసినా.. లోపల ఉన్న వ్యక్తులు కొద్దిసేపు తలుపు తెరవకుండా ఇబ్బంది పెట్టారు. దీంతో పోలీసులు బలవంతంగా లోపలికి చొచ్చుకుపోయి తలుపులు మూసివేశారు. అనంతరం పేకాట ఆడుతున్న తాటిపాక వార్డు మెంబర్ నాగిరెడ్డి గోపి, గుబ్బల శ్రీరామమూర్తి, తోట కృష్ణసురూప్, కంచి అప్పన్న, ఎస్.రమేష్, ఎన్.సత్యనారాయణలను అదుపులోకి తీసుకున్నారు. ఎంపిపి శ్రీనివాస్ పరారీలో ఉన్నట్టు ఎస్ఐ తెలిపారు. పేకాట ఆడుతున్న వారి నుంచి రూ.16,800 నగదు, ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని, ఏడుగురిపై కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. వీరిని తప్పించడానికి స్థానికనేతలు శతవిధాలా ప్రయత్నించినట్లు సమాచారం.

4వేల కేజీల పిడిఎస్ బియ్యం పట్టివేత

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

నాలుగు వేల పిడిఎస్ బియ్యాన్ని రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పోలీసులు ఆదివారం పట్టుకున్నారు. రీజనల్ విజిలెన్స్ ఎస్‌పి కె.కుమార్ తెలిపిన వివరాల మేరకు రాజమహేంద్రవరం రూరల్ మండలం కాతేరు గామన్ బ్రిడ్జి సమీపంలో వ్యాన్‌లో రేషన్ బియ్యం తరలుతున్నాయని సమాచారం అందింది. వెంటనే విజిలెన్స్ అధికారులు, రెవెన్యూ, సివిల్ సప్లయిస్ అధికారులు ఘటనా స్థలానికి వెళ్లి వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. వాహనంలో 90 బస్తాల్లో 4వేల కేజీల పిడిఎస్ బియ్యాన్ని గుర్తించారు. గోపాలపురం మండలం గోపాలపురం నుంచి పెదపాడు జిల్లాకు చెందిన ఆడబాల శివరాం వద్దకు తరలిస్తున్నట్లు గుర్తించారు. పిఠాపురం మండలంలోని బి.ప్రత్తిపాడు గ్రామానికి చెందిన వాహనం ఓనర్ కమ్ డ్రైవర్ అయ్యిన శానా తేజ్‌కుమార్ సాయంతో తరలిస్తున్నారని తెలిపారు. ఈ బియ్యం ఖరీదు రూ.6.60 లక్షలు ఉంటుందనానరు. ఈ మేరకు నిందితులపై 6ఎ కేసు నమోదు చేశామని తెలిపారు. ఈ తనిఖీల్లో కార్యాలయం ఇన్‌స్పెక్టర్ రమేష్, కానిస్టేబుల్స్ కిషోర్, లోవరాజు, రెవెన్యూ, సివిల్ సప్లయిస్ అధికారులు పాల్గొన్నారు.

మల్బరీ తోటల పెంపకానికి రాయితీలు

ప్రజాశక్తితో పట్టు పరిశ్రమ జిల్లా అధికారి మోహన వెంకట రామరాజు

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి



మల్బరీ తోటల పెంపకానికి పట్టు పరిశ్రమ ద్వారా రైతులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం రాయితీలు అందిస్తోందని పట్టు పరిశ్రమ జిల్లా అధికారి బుద్దరాజు మోహన వెంకట రామరాజు అన్నారు. రైతుల ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా పథకాలను అమలు చేస్తున్నామన్నారు. పట్టు పరిశ్రమ అభివృద్ధిలో రాష్ట్రంలో చిత్తూరు సత్యసాయి జిల్లాల తర్వాత కాకినాడ జిల్లా మూడో స్థానంలో నిలిచిందన్నారు. పట్టు పరిశ్రమ ద్వారా రైతులకు అందిస్తున్న రాయితీలు, ఇన్‌పుట్ సబ్సిడీలు తదితర అంశాలను ఆయన ప్రజాశక్తికిచ్చిన ఇంటర్వ్యూలో వివరించారు.

జిల్లాలో సాగు ఎంత, ఎక్కడెక్కడ జరుగుతుంది.?

జిల్లాలో మెట్ట మండలాలైన గొల్లప్రోలు, తుని, కోటనందూరు, శంఖవరం, రౌతులపూడి, తొండంగి, రంగంపేట, పెద్దాపురం, పిఠాపురం, ఏలేశ్వరం మండలాల్లో మల్బరీ తోటల సాగు జరుగుతుంది. దాదాపు 3,322 ఎకరాల్లో సుమారు 1,030 మంది రైతులు వీటిని సాగు చేస్తున్నారు. గొల్లప్రోలు మండలం చేబ్రోలులో కకూన్ మార్కెట్ ఉంది. ప్రతి నెలా ఆదాయం వచ్చే సాగు కాబట్టి రైతులు మరింతగా అవగాహన పెంచుకోవాలి.

ప్రభుత్వం వీరి కోసం ఎలాంటి పథకాలను అమలు చేస్తోంది.?

పట్టు పురుగుల పెంపకం,పట్టు పురుగుల షెడ్లు నిర్మించుకునేందుకు ప్రభుత్వం విరివిగా రాయితీలు ఇస్తోంది. ఎకరం యూనిట్ విలువ రూ.25 వేలు కాగా 75 శాతం సబ్సిడీ అంటే రూ.18,750 వేలు రాయితీ ఇస్తోంది. ఎస్‌సిలకు 90 శాతం వరకూ రాయితీ లభిస్తోంది. పట్టు పురుగుల షెడ్ నిర్మాణానికి ప్రభుత్వం ఒక్కో రైతుకి రూ.4 లక్షలు ఆర్థిక సహాయం చేస్తోంది. ఎస్‌సి రైతులకు 90శాతం, ఇతరులకు 75 శాతం రాయితీ వస్తోంది. పట్టు పరిశ్రమకు అవసరమైన సబ్సిడీ ప్రభుత్వం ఇస్తోంది. ఇందులో సైతం ఎస్‌పి రైతులకు 90 శాతం, ఇతరులకు 75 శాతం రాయితీ వస్తుంది. ఇన్ పుట్ రాయితీల్లో భాగంగా పట్టు గూళ్లకు 50 శాతం రాయితీ లభిస్తోంది. తెల్ల గూళ్లకు కిలోకి రూ.50 ప్రభుత్వం చెల్లిస్తోంది. ఎన్ని కిలోలకైనా ఇన్ సెంటివ్ లభిస్తుంది.

'ఉపాధి' హామీ నిధులతో ప్రయోజనాలు ఏమైనా ఉన్నాయా.?

పట్టు పరిశ్రమను మరింత ప్రోత్సహించేందుకు వీలుగా ప్రభుత్వం ఉపాధి హామీ నిధులు కేటాయిస్తోంది. తద్వారా జిల్లాలోని రైతులకు మరింత ప్రయోజనం చేకూరుతోంది.గరిష్టంగా 5 ఎకరాల్లో ఎకరాకు రూ.18,750 సబ్సిడీ వస్తుంది. ఉపాధి హామీ పథకంలో మల్బరీ తోటలు పెంపకంలో భాగంగా సబ్సిడీలను అందిస్తుంది. 2 ఎకరాలు ఉన్న రైతుకు ఈ మొత్తాన్ని మూడేళ్ళ పాటు ఇస్తారు.సన్న, చిన్నకారు రైతులకు మాత్రమే ఈ రాయితీ ఇస్తున్నారు.

షెడ్ల నిర్మాణానికి ఎటువంటి సాయం అందిస్తారు?

పట్టు పురుగుల షెడ్ నిర్మాణానికి రూ.4.20 లక్షలు ఆర్థిక సహాయం ఇస్తున్నారు.వీటిని రైతులు తిరిగి చెల్లించాల్సిన అవసరం లేదు.అలాగే టైప్ 1లో 50 X 15 X 20 అడుగుల్లో నిర్మించనున్న రెయిలింగ్ షెడ్లకు 75 శాతం సబ్సిడీ అంటే రూ.3లక్షలు ఇస్తున్నారు. టైప్ 2లో 35X20 అడుగుల్లో రూ.2.25లక్షలు సబ్సిడీ వస్తుంది. ఉపాధి పథకంనుంచి రూ.3 లక్షలు వస్తుంది.

ఈ ఆర్థిక సంవత్సరంలో కాకినాడ జిల్లాలో ప్రగతి ఎలా ఉంది?

మల్బరీ తోటల విస్తీర్ణం 350 ఎకరాలు లక్ష్యం తీసుకోగా 29.50 ఎకరాల్లో ప్రగతి సాధించడం జరిగింది.525 మెట్రిక్ టన్నుల బివి పట్టుగూళ్ళ ఉత్పత్తి లక్ష్యం



తీసుకోగా ఇప్పటి వరకు 92.736 మెట్రిక్ టన్నుల ప్రగతి సాధించాం.865 మెట్రిక్ టన్నుల సిబి పట్టుగూళ్ళ ఉత్పత్తి లక్ష్యం తీసుకుని 170.086 మెట్రిక్ టన్నుల ప్రగతి సాధించాం.196 మెట్రిక్ టన్నుల ముడి పట్టుదారం ఉత్పత్తి లక్ష్యం తీసుకోగా ఇప్పటి వరకు 38.18 ప్రగతి సాధించాం.

తూర్పుగోదావరి జిల్లాలో మల్బరీ తోటల విస్తీర్ణం 25 ఎకరాలు లక్ష్యం తీసుకోగా ఇప్పటి వరకు ప్రగతి ఏమీ సాధించలేదు.56.25 మెట్రిక్ టన్నుల బివి పట్టుగూళ్ళ ఉత్పత్తి లక్ష్యం తీసుకోగా ఇప్పటి వరకు 8.568 మెట్రిక్ టన్నుల ప్రగతి సాధించాం. 106.5 మెట్రిక్ టన్నుల సిబి పట్టుగూళ్ళ ఉత్పత్తి లక్ష్యం తీసుకుని 32.795 మెట్రిక్ టన్నుల ప్రగతి సాధించాం.22.85 మెట్రిక్ టన్నుల ముడి పట్టుదారం ఉత్పత్తి లక్ష్యం తీసుకోగా ఇప్పటి వరకు 5.69 ప్రగతి సాధించాం.

రంపచోడవరం డివిజన్‌లో మల్బరీ తోటల విస్తీర్ణం 25 ఎకరాలు లక్ష్యం తీసుకోగా ఇప్పటి వరకు 9 ఎకరాల్లో తోటలు వేశాము. 33.75 మెట్రిక్ టన్నుల బివి పట్టుగూళ్ళ ఉత్పత్తి లక్ష్యం తీసుకోగా ఇప్పటి వరకు 7.40 మెట్రిక్ టన్నుల ప్రగతి సాధించాం. 144.23 మెట్రిక్ టన్నుల సిబి పట్టుగూళ్ళ ఉత్పత్తి లక్ష్యం తీసుకుని 12.60 మెట్రిక్ టన్నుల ప్రగతి సాధించాం.24.35 మెట్రిక్ టన్నుల ముడి పట్టుదారం ఉత్పత్తి లక్ష్యం తీసుకోగా ఇప్పటి వరకు 2.6 ప్రగతి సాధించాం.

దేశ రక్షణలో సాయుధ దళాల కృషి అభినందనీయం

ప్రజాశక్తి - కాకినాడరూరల్

దేశ సరిహద్దులో ప్రజల రక్షణార్థం, భూభాగాన్ని పరిరక్షించడం కోసం సాయుధ దళాలు చేస్తున్న సేవలు అభినందనీయమని అనకాపల్లి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గింజాల గంగరాజు పేర్కొన్నారు. రమణయ్యపేట ఎపిఐఐసి కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో 'నేల తల్లికి నమస్కారం-వీరులకు వందనం' కార్యక్రమంలో భాగంగా మాజీ సైనికోద్యోగులను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ దేశ రక్షణ కోసం విశేష కృషి చేసిన మాజీ సైనికోద్యోగులను సత్కరించడం అభినందనీయమన్నారు. బానిసత్వపు సంకెళ్లు తెంచుకొని స్వేచ్ఛాయుతమైన స్వాతంత్ర్యాన్ని సంపాదించుకోవడంలో నాటి నాయకుల స్ఫూర్తి ఎనలేనిది అని అన్నారు. దేశం కోసం పోరాడిన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలు చిరస్మరణీయమని గంగరాజు తెలిపారు. అనంతరం మాజీ సైనికోద్యోగులు జివిఎస్ఎన్.మూర్తి, ఎస్.శ్రీనగేష్, ఎస్.రామారావు, డికె.వరప్రసాద్‌లను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, న్యాయవాది యనమల రామం, చింతపల్లి సుబ్బారావు, సత్యనారాయణ చౌదరి , రాఘవరావు, తదితరులు పాల్గొన్నాం



మాజీ సైనికులను సత్కరిస్తున్న జడ్జిజ గంగరాజు

రోడ్డు ప్రమాదంలో ఇంజినీరింగ్ విద్యార్థి మృతి

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలంలోని తాళ్లరేవు నూతన అయ్యప్ప స్వామి ఆలయం ఎదురుగా జాతీయ రహదారి 216పై శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇంజినీరింగ్ విద్యార్థి మరణించగా మరో విద్యార్థికి తీవ్ర గాయాలు అయ్యాయి. కోరంగి పోలీసులు తెలిపిన వివరాల మేరకు శనివారం రాత్రి అయ్యప్ప స్వామి గుడి వద్ద విద్యార్థులు రోడ్డు దాటుతుండగా కారు వేగంగా వచ్చి ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. ప్రమాదంలో అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం ఉద్దండ పురం గ్రామానికి చెందిన తుమ్మల రవీంద్ర(21) అక్కడికక్కడే మరణించాడు. చేబ్రోలు గ్రామానికి చెందిన ఉక్కునూరి శ్రీనుకు తీవ్ర గాయాలయ్యాయి. రవీంద్ర రాజమండ్రిలో ఒక ప్రముఖ ఇంజినీరింగ్ కళాశాలలో ఇంజినీరింగ్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. ఘటనా స్థలంలో విద్యార్థులను ఢీకొన్న కారు నెంబర్ బోర్డు విరిగి పడిపోవడంతో నంబర్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నట్లు కోరంగి ఎస్ఐ పి.శ్రీనివాస్‌కుమార్ తెలిపారు.

ఉప్పాడలో తాచుపాము హల్‌చల్

ప్రజాశక్తి -యు.కొత్తపల్లి

ఉప్పాడలో ఆరు అడుగుల తాచుపాము హల్‌చల్ చేసింది. ఉప్పాడకు చెందిన అంజి ఇంటి సమీపంలో పాముల సంచారం ఉండటంతో ఇంట్లోకి రాకుండా వల కట్టాడు. శనివారం అర్ధరాత్రి ఆరు అడుగుల తాచుపాము వలలో చిక్కుకుంది. ఉదయం వరకు బుసలు కొడుతూ బెంబేలెత్తించింది. వలలో చిక్కుకోవడంతో బయటికి వెళ్లలేని పరిస్థితిలో ఉదయం మరణించింది.

బైకులు ఢీకొన్న ప్రమాదంలో మహిళ మృతి

ప్రజాశక్తి -రౌతులపూడి

రౌతులపూడిలో రెండు బైకులు ఢీకొన్న ఘటనలో మహిళ మతి చెందింది. ఎస్.అగ్రహారానికి చెందిన బొట్టా నాగమణి ఆదివారం ఎస్.అగ్రహారం నుంచి రౌతులపూడి వైపు బైకుపై వెళ్తోంది. అదేసమయంలో ఎదురుగా మరో బైకు వేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో నాగమణి తీవ్రంగా గాయపడింది. స్థానికులు ఆమె వెంటనే రౌతులపూడి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అక్కడ నుంచి కాకినాడకు తీసుకెళ్తుండగా పరిస్థితి విషమించడంతో మృతి చెందింది. ఈ మేరకే కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు. నాగమణికి భర్త వీరబాబు, కుమార్తె మహేశ్వరి, కుమారుడు రాకేష్ ఉన్నారు.

నర్సులకు ఆదర్శం 'నైటింగేల్'

ప్రజాశక్తి - కాకినాడరూరల్

నర్సులకు నైటింగేల్ ఆదర్శనీయమని గ్రంథాలయ విశ్రాంతి అధికారి చింతపల్లి సుబ్బారావు పేర్కొన్నారు. సర్పవరం జంక్షన్ బోట్ క్లబ్ వాకర్స్ సంఘం ఆధ్వర్యంలో ఫ్లోరెన్స్ నైటింగేల్ వర్ధంతిని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడారు. ఎంతో ధనిక కుటుంబంలో పుట్టిన ఫ్లోరెన్స్ నైటింగేల్ యుద్ధ సమయంలో గాయాలపాలైన సైనికులకు ఎనలేని సేవలందించిందన్నారు. సొంత డబ్బులతో మందులు, వైద్య పరికరాలను ఆమె సమకూర్చిందన్నారు. గ్రంథాలయాలను ఏర్పాటు చేసి అక్షరాస్యతను పెంపొందించడానికి కృషి చేసిన మహా మనిషి నైటింగేల్ అని అన్నారు. రోగులకు ఆరాధ్యదైవమైన నైటింగేల్ 1910 ఆగస్టు 13న లండన్‌లో మరణించారని సుబ్బారావు తెలిపారు. ఈ కార్యక్రమంలో అడబాల రత్న ప్రసాద్, రాఘవరావు, సత్యనారాయణ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

కరపలో గంజాయిని అరికట్టాలి

ప్రజాశక్తి -కరప

మండల కేంద్రమైన కరప గ్రామంలో గంజాయి అమ్మకాలు జరుగుతున్నాయని వాటిని అరికట్టి యువతను రక్షించాలని జనసేన పార్టీ కాకినాడ రూరల్ ఇన్‌ఛార్జి పంతం నానాజీ డిమాండ్ చేశారు. ఆదివారం కరప గ్రామంలో గ్రామ అధ్యక్షులు పేకేటి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో నక్క వారి పేట నుంచి పల్లిపేట వరకు జనం కోసం పవన్ -పవన్ కోసం మనం కార్యక్రమంలో భాగంగా పాదయాత్ర నిర్వమించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

'నా భూమి-నా దేశంలో'లో భాగస్వాములు కావాలి

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్

'నా భూమి-నా దేశం' పేరున నిర్వహిస్తున్న కార్యక్రమాల్లో అందరూ భాగస్వాములు కావాలని రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్, వైసిపి పెద్దాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జి దవులూరి దొరబాబు కోరారు. సామర్లకోట మండలం వేట్లపాలెంలో ఆదివారం ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన 'నా భూమి-నా దేశం'లో ఆయన పాల్గొన్నారు. తొలుత మహాత్మ గాంధీ, రాజ్యాంగ నిర్మాత బిఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలవేసి నివాళులర్పించారు. అమరవీరుల పేర్లు గల శిలాఫలకాలను ఆవిష్కరించారు. అలాగే సామూహిక ప్రతిజ్ఞ చేశారు. అనంతరం అమరవీరుల సంస్మరణార్థం మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతేడాది ప్రారంభమైన ఆజాద్‌కి అమత్ మహోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రస్తుత సంవత్సరం 'నా భూమి-నా దేశం' కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, పెద్దాపురం మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్, ఉపాధి హామీ ఎపిఒ ప్రభాకర్, వైసిపి నాయకులు, కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తాగు నీటి పైప్ లైన్లకు లీకులు

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి



నాగులపల్లి ఏరియా రక్షిత మంచినీటి పథకం (సూరప్ప చెరువు) నుంచి పైప్ లైన్ ద్వారా వచ్చే పైపులకు పలు చోట్ల లీకులు ఏర్పడ్డాయి. పైపులైన్లు రంధ్రాలు పడిన చోట మురుగునీరు చేరడంతో తాగునీరు కలుషితమవుతుంది. మండలంలో పలు గ్రామాలకు తాగునీరు సరఫరా వెళ్లే ప్రధాన పైప్ లైన్లు లీక్ అవడంతో శివారు ప్రాంతాలకు తాగునీరు అందక ప్రజలు అల్లాడిపోతున్నారు. లీకైనచోట్ల వందలాది లీటర్ల తాగునీరు వధాగా పోతోంది. మరోపక్క కుళాయి ద్వారా వచ్చే తాగునీరు చూసి ప్రజలంతా బెంబేలెత్తిపోతున్నారు. ఏకంగా ఒక కొత్తపల్లి పంచాయతీ పరిధిలోనే ఆదివారం నాలుగు చోట్ల పైపు లైన్లకు లీకులు ఏర్పడ్డాయి. ప్రధాన పైపులైన్లు లీకులు గమనించిన మండల ఇఒపిఆర్‌డి స్థానిక అధికారులను అప్రమత్తం చేశారు. పంచాయతీ సిబ్బంది, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులను రంగంలోకి దింపి పైప్ లైన్లకు మరమ్మతులు చేయించారు.

పూర్వ విద్యార్థుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక శ్రీవీరరాజు హైస్కూల్లో 1999 - 2000 సంవత్సరంలో 10వ తరగతి చదివిన పూర్వ విద్యార్థులు తమ చిన్ననాటి మిత్రులు మొండి శ్రీను, సతీష్ కుమార్ పుట్టినరోజు సందర్భంగా ఆదివారం స్థానిక సినిమా సెంటర్ లోని దేవాంగ కళ్యాణ మండపంలో రక్తదాన శిబిరం నిర్వహించారు. రోటరీ బ్లడ్ బ్యాంక్ వారి పర్యవేక్షణలో ఈ శిబిరం సాగింది. ఈ కార్యక్రమంలో పెద్దిరెడ్డి నరేష్, చింతా శ్రీను, నెక్కల భుజంగరావు, రంగా, ఉప్పు శంకర్, నాగేశ్వరరావు, నాగబాబు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి సాయం

ప్రజాశక్తి -కరప

కరప గ్రామంలో ఆర్‌కె.నగర్‌లో నివసిస్తున్న అనసూరి భగవాన్ కుటుంబానికి హెల్పింగ్ వింగ్స్ టీం ఆర్థిక సాయంతో పాటు రెండు నెలలకు సరిపడా నిత్యావసరకులను పంపిణీ చేశారు. కొంతకాలం క్రితం భగవాన్‌కు రోడ్ యాక్సిడెంట్ కారణంగా బ్రెయిన్‌లో బ్లడ్ క్లాట్ అవడంతో కాకినాడ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్‌లో ఆపరేషన్ పిదప ఇంటి దగ్గరే ఉంటున్నాడు. మానవత్వం స్వచ్ఛంద సేవా సంస్థకి తెలియజేసి సహాయం కోరగా వారికి రెండు నెలలకు సరిపడా నిత్యావసర సరుకులు ఆర్థిక సాయం అందజేశారు. ఇటీవల మరల ఆపరేషన్ విజయవంతం కాకపోవడంతో భగవాన్‌కి కాలు చెయ్యి లాగేయడంతో వారి స్థాయికి మించి ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ మెడికవర్ హాస్పిటల్‌లో ఆపరేషన్ చేయించుకున్నారు. ఆపరేషన్ సుమారు రెండుసార్లు చేయడంతో సుమారు లక్ష యాభై వేల రూపాయలు ఖర్చు అయింది. వీరి పరిస్థితిని తాతీలు తెలియజేయగా హెల్పింగ్ వింగ్స్ టీం అన్నవరం వారు ఆర్థిక సాయంతో సుమారు రెండు నెలలకు సరిపడా నిత్యవసర సరుకులు ఆర్థిక సహాయంగా అందజేశారు .అడిగిన వెంటనే సహాయం అందజేసిన హెల్పింగ్ వింగ్స్ టీం అన్నవరం కు రక్త దానం చేసిన పోలిశెట్టి తాతీలకు కుటుంబ సభ్యులు కతజ్ఞతలు తెలియజేశారు.

స్వచ్ఛంద సంస్థకు ఫ్రీజర్ అందజేత

ప్రజాశక్తి - పిఠాపురం

మన ఊరు - మన బాధ్యత స్వచ్ఛంద సేవా సంస్థకు ఆకొండి కృష్ణమూర్తి, సూర్యకాంతం జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు ఆకోండి వెంకట సత్యనారాయణమూర్తి, జయలక్ష్మి, కష్ణహాసిని స్థానిక సూర్యరాయ విద్యానంద గ్రంథాలయంలో రూ.లక్ష విలువచేసే ఐస్ బాక్స్ (బాడీ ఫ్రీజర్) ను అందజేశారు. ఈ సందర్భంగా సంస్థ నిర్వాహకులు మాట్లాడుతూ మన ఊరు మన బాధ్యత స్వచ్ఛంద సేవా సంస్థ 2020లో ప్రారంభించి ప్రజలకు అందుబాటులో ఉంటూ ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. అందులో భాగంగా పంతం వెంకటరమణ పేరు మీద వారి కుటుంబ సభ్యులు అంతిమ యాత్ర వాహనం సంస్థకు అందించారన్నారు. అది మూడేళ్లుగా పిఠాపురం నియోజకవర్గంలోనే కాకుండా కాకినాడ, సామర్లకోట చుట్టుప్రక్కల ప్రజలకు చాలా ఉపయోగపడుతుందన్నారు. బాడీ ఫ్రీజర్ ఏర్పాటు చేయమని దాతలను అభ్యర్థించామన్నారు. సంస్థపైన వున్న నమ్మకంతో సుమారు రూ.లక్ష విలువ గల ఫ్రీజర్‌ను అందజేయడం అభినందనీయమన్నారు. సంస్థ తరఫున పిఠాపురం నియోజకవర్గ ప్రజలు తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ అధ్యక్ష కార్యదర్శులు కొండేపూడి శంకరరావు, అల్లవరపు నగేష్, సభ్యులు కెవివివిఎస్.ప్రసాద్, మూర్తి, సతీష్, బుచ్చిరాజు, ప్రసాద్‌రెడ్డి, శివ పాల్గొన్నారు.

వైసిపి సీనియర్ నాయకుడు పాలచర్ల హఠాన్మరణం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

వేట్లపాలెం గ్రామానికి చెందిన వైసిపి సీనియర్ నాయకుడు, జి.మేడపాడు పిఎసిఎస్ ఉపాధ్యక్షులు పాలచర్ల సాయిబాబు ఆదివారం సాయంత్రం గుండెపోటుతో హఠాన్మరణం చెందారు. విషయం తెలిసిన వెంటనే ఎపి స్టేట్ హౌసింగు కార్పోరేషన్ చైర్మన్, వైసిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి దవులూరి దొరబాబు సాయిబాబు ఇంటికి చేరుకుని మృతదేహం వద్ద నివాళులర్పించారు. కుటుంబీకులను పరామర్శించారు. దొరబాబు వెంట సామర్లకోట ఎంపిపి బొబ్బరాడ సత్తిబాబు, వైసిపి రాష్ట్ర కార్యదర్శి ఆవాల లక్ష్మీనారాయణ, తదితర నాయకులున్నారు.

దోబీ ఘాట్ అభివృద్ధి పనులు ప్రారంభం

ప్రజాశక్తి - పిఠాపురం

పట్టణంలో స్థానిక 28వ వార్డులో ఉన్న ధోబి ఘాట్ అభివృద్ధి పనులను ఎంఎల్ఎ దొరబాబు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ దోబీ ఘాట్ అభివద్ధికి రూ.20 లక్షలు మంజూరయ్యాయన్నారు. ఈ నిధులతో ప్రహరీ, గేటు, కరెంటు, మోటారు సౌకర్యాలు కల్పిస్తామన్నన్నారు. ఆంధ్రప్రదేశ్ రజక వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ధోబి ఘాట్‌ని అభివృద్ధి చేయాలని తనకు వినతులు వచ్చాయన్నారు. అన్ని వర్గాల అన్ని కులాల ప్రజల ఆదుకోవడమే సిఎం జగన్ ముఖ్య ఉద్దేశమని అందులో భాగంగానే నిధులు మంజూరయ్యాన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి, రజక వృత్తిదారుల సంఘం జిల్లా అధ్యక్షులు కోనేటి రాజు, నాయకులు, పలువురు రజకులు పాల్గొన్నారు

జి.మామిడాడలో గడప గడపకూ మన ప్రభుత్వం

ప్రజాశక్తి - పెదపూడి

మండలంలోని గొల్లల మామిడాడలో ఆదివారం గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని అనపర్తి ఎంఎల్ఎ డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం అధికారంలోకొచ్చిన తర్వాత ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రికార్డ్ స్థాయిలో పేదలకు ఇళ్ల పట్టాల పంపిణీ చేశారన్నారు. ప్రతి పేదవానికి మెరుగైన సేవలు అందించటం ద్వారా పేదల జీవన ప్రమాణాలు పెరిగాయన్నారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రజల యోగక్షేమాలు తెలుసుకొని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలు గురించి ఆరా తీశారు. గత ప్రభుత్వాల మాదిరిగా కాకుండా పార్టీలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం తమదేనని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కేతా తులసి, సర్పంచ్ లంక మున్ని, వైస్ ఎంపిపి ద్వారంపూడి పద్మ, వైసిపి గ్రామ కన్వీనర్ ద్వారంపూడి సూర్యనారాయణరెడ్డి, ఉప సర్పంచ్ మేడపాటి తాతారెడ్డి, లయన్స్ క్లబ్ శ్రీ సూర్య అధ్యక్షులు కడిమి శ్రీనివాస్ పాల్గొన్నారు.

యానాం వార్తలు

పుదుచ్చేరి డిజిపిని కలిసిన ఎంఎల్ఎ అశోక్

నూతనంగా నియమితులైన పుదుచ్చేరి డిజిపి బి.శ్రీనివాస్‌ను ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్‌అశోక్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డిజిపిని దుశాలువాతో ఘనంగా సత్కరించి పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు. అనంతరం యానాం నియోజకవర్గానికి సంబంధించి శాంతి భద్రతలు, గంజాయి విక్రయాలు, తదితర అంశాలపై చర్చించారు. వాహనాదారులకు అధిక మొత్తంలో ట్రాఫిక్ చలానాలు రాయడంతో పక్క రాష్ట్రం వాళ్ళు యానాం రావడానికి ఇబ్బందులు పడుతున్నారని అందువల్ల వ్యాపారాలు అంతంత మాత్రమే జరుగుతున్నాయని వివరించినట్లు తెలిపారు. దీనిపై దష్టి సారించాలన్నారు.

జాతీయ జెండాతో ర్యాలీ

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆజాదీకా అమృత్ మహోత్సవాల్లో భాగంగా పుదుచ్చేరి డిజిపి ఆదేశాల మేరకు యానాం ఎస్‌పి రఘునాయుగం ఆధ్వర్యంలో 'భారతదేశం మన ఇల్లు - మేమంతా భారతీయులం' అనే నిదానదంతో పోలీసులు జాతీయ జెండాను పట్టుకొని యానాం పురవీధులలో ఆదివారం ర్యాలీని నిర్వహించారు. అలాగే ఉదయం పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారని ఎస్‌పి తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐ షణ్ముగం, ఎస్ఐలు శేరు నూకరాజు, కట్టా సుబ్బరాజు, ట్రాఫిక్ ఎస్ఐ పువ్వుల వీరభద్రస్వామి, పోలీస్ కానిస్టేబుళ్లు, ఐఆర్‌బి బెటాలియన్‌లు, హోంగార్డులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న రిహాసల్స్

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా యానాం పోలీసులు, వివిధ దళాల నమూనా కవాతు, గౌరవ వందన స్వీకార కార్యక్రమం ఆదివారం స్థానిక జిఎంసి బాలయోగి స్టేడియంలో విజయవంతంగా జరిగింది. ఉదయం 9.15 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో ఎస్‌పి రఘునాయగం,సిఐ షణ్ముగం, వివిధ పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

అర్బన్ హెల్త్ సెంటర్ ప్రారంభం

ప్రజాశక్తి - పిఠాపురం

పట్టణంలోని స్థానిక మంగాయమ్మరావుపేటలో నేషనల్ హెల్త్ మిషన్ నిధులు రూ.112.17 లక్షలతో నిర్మించిన డాక్టర్ వైఎస్ఆర్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంఎల్ఎ పెండెం దొరబాబు ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మరిన్ని వైద్య సేవలను అందించేందుకు హెల్త్ సెంటర్‌ను ప్రారంభించామన్నారు. ఇప్పటికే సిహెచ్‌సి ద్వారా ప్రజలకు, ముఖ్యంగా గర్భిణిలు, బాలింతలకు వైద్య సేవలు అందిస్తున్నామన్నారు. ఈ హెల్త్ సెంటర్‌లో పది పడకలతో మినీ వార్డ్, డెలివరీ రూమ్, మైనర్ ఆపరేషన్ థియేటర్, ఫార్మసీ, డ్రెస్సింగ్ రూమ్, రెండు ఒపి రూమ్, మీటింగ్ హాల్, లాబొరేటరీలు ఉన్నాయన్నారు. అరవై మూడు రకాల పరీక్షలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. భవిష్యత్తులో అర్బన్ సెంటర్ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందేలా డాక్టర్స్ కృషి చేయాలన్నారు. అనంతరం ఎఇ శిరీష, కాంట్రాక్టర్ వి.శ్రీనివాసును ఎంఎల్ఎ సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణవేణి, మున్సిపల్ డిఇ భవానిశంకర్, హెల్త్ సెంటర్ వైద్యులు ఎస్‌కె.యస్మిన్, ఎన్.పూజ, రవి, వైస్ చైర్మన్ పి.జ్యోతి, కౌన్సిలర్లు, కో-అప్షన్ సభ్యులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పంట పొలం దారిని ఆక్రమించారు

ప్రజాశక్తి - తాళ్లరేవు

తాళ్లరేవు పంచాయతీ గిడ్లవారిపేట ఎదురుగా ఉన్న తన పంట పొలానికి వెళ్లే ఆ ఆర్ అండ్ బి రహదారిని స్థానికులు ఆక్రమించారని రైతు కొల్లు రాజు అన్నారు. గేట్ల గిడ్లవారిపేట ఎదురుగా తనకు ఎకరం పంట పొలం ఉందని ఆర్ అండ్ బి రహదారి పక్కన ఉన్న పంట కాలువ దాటుకుని తన పంట పొలానికి రోజు వెళ్తుంటానన్నారు. అయితే ఇటీవల ఆర్ అండ్ బి రహదారి, పంట కాలువ గట్టు చెంతన కొందరు పశువుల పాక, గడ్డిమేట్లు వేశారన్నారు. దానివల్ల తన పొలానికి వెళ్లడానికి దారి లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశాడు. దీంతో ఆర్ అండ్ బి ఎఇ లక్ష్మీప్రసన్న ఈ స్థలాన్ని పరిశీలించారు. బాధిత రైతు కొల్లు రాజుతో మాట్లాడారు. సమస్యను ఉన్నత స్థాయి అధికారులకు నివేదించి పరిష్కరించడానికి కృషి చేస్తానని ఆమె తెలిపారు.

ప్రజా సమస్యలు తెలుసుకునేందుకే...

ప్రజాశక్తి - గండేపల్లి


చీరలను పంపిణీ చేస్తున్న తోట నరసింహం

ప్రజల కష్ట సుఖాలను తెలుసుకునేందుకే ఆత్మీయ సమావేశాలను నిర్వహిస్తున్నామని మాజీ మంత్రి తోట నరసింహం అన్నారు. గండేపల్లి మండలం రామయ్యపాలెంలో ఆదివారం రౌతు సత్తిబాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో తన తనయుడు తోట రాంజీతో కలిసి నరసింహం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. అనారోగ్య కారణాల రీత్యా మూడేళ్లు ప్రజలకు దూరంగా ఉన్నానన్నారు. తాను ఇప్పుడు పూర్తిస్థాయిలో కోలుకున్నానని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలను కలుస్తున్నానన్నారు. తన మంత్రిగా ఉన్నప్పుడు పలు సేవలందించానని గుర్తు చేశారు. గండేపల్లి నుంచి సింగరంపాలెం వరకు తారు రోడ్డు వేయించానని, పాఠశాలను 8వ తరగతి వరకు అప్ గ్రేడ్ చేయించానని తెలిపారు. వైసిపి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి జగన్ అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నారన్నారు. తిరిగిన జగన్‌ను ముఖ్యమంత్రిని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రౌతు సత్తిబాబు తన తల్లి జ్ఞాపకార్థం గ్రామంలోని వద్ధులకు చీరలు పంపిణీ చేశారు. యువ నాయకులు రాంజీ, కోర్పు దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో గ్రామంలోని క్రీడాకారులకు వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు.